# అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి సవిత



పెనుకొండ, :ఎల్లో సింగం

పెనుకొండ లోని క్యాంపు కార్యాలయం నందు టూరిజం అధికారులతో మంత్రి సవితమ్మ సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా టూరిజం అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించారు, ముఖ్యంగా గొల్లపల్లి రిజర్వాయర్ నందు బోటింగ్ , మరియు రెస్టారెంట్ అతిథి గృహం నిర్మాణాల కొరకు ప్రతిపాదనలు పంపాలని, అదేవిధంగా పెనుకొండ కొండపై వెళ్లే రహదారి వద్ద టూరిజం రెస్టారెంట్ నిర్మించుటకు అలాగే శ్రీకృష్ణదేవరాయల ఉత్సవాల గురించి టూరిజం అధికారులతో చర్చించారు, అనంతరం ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన తాగునీటి పథకం గురించి పనుల పురోగతి గురించి చర్చించారు, అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికి పథకం కింద పెండింగ్లో ఉన్న పనులు త్వరగా నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటికి పథకం కింద పెండింగ్లో ఉన్న పనులు త్వరగా పూర్తిచేయాలని తాగునీటి సమస్య ఎక్కడ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు,అదేవిధంగా జిల్లా డీఈఓ తో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం గురించి చర్చించి అదేవిధంగా విద్యార్థులకు అందుతున్న విద్యా పథకాల గురించి రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు వరంగా బహుళ ప్రయోజన కేంద్రం

- రూ.1.32 కోట్ల వ్యయంతో నిర్మాణం
- సిమెంట్ రోడ్డు ప్రారంభం - రూ.2 కోట్ల పనులకు శంకుస్థాపన
- శిక్షణ, రెస్క్యూ, నిల్వ సదుపాయాలు అందుబాటు లోకి
- జిల్లాలో 2 సెంటర్లలో ఒకటి కాటేపల్లిలోనే
- కాటేపల్లి తీరంలో శంకుస్థాపన చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



సర్వేపల్లి:ఎల్లో సింగం

మత్స్యకారుల జీవనోపాధి అభివృద్ధికి కాటేపల్లి తీరంలో బహుళ ప్రయోజన కేంద్రం ఏర్పాటవుతున్నది. ఈ కేంద్రం మత్స్యకారుల భవిష్యత్తుకు వరంగా మారనుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. మండపం పంచాయతీ పరిధిలోని కాటేపల్లిలో శంకుస్థాపన కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముందుగా రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించి, అనంతరం రూ.2 కోట్లతో చేపడుతున్న మత్స్యకారుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

పీఎంఎస్వై పథకం కింద రూ.1.32 కోట్ల వ్యయంతో బహుళార్థ సాధక మత్స్యకార కేంద్రాన్ని నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో వాతావరణ సూచనలు, పీఎఫ్జెడ్ సమాచారం, మత్స్యకారులకు శిక్షణ, నైపుణ్యాల పెంపు, సామాజిక సమావేశాల హాలులు,మత్స్యకారులకు శిక్షణ, నైపుణ్యాల పెంపు, సామాజిక సమావేశాల హాలులు, వినోద సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో రెస్క్యూ సెంటర్, ఆర్వో ప్లాంట్, పెద్ద లైట్లు, డ్రైయింగ్ ప్లాట్ఫారమ్ వంటి సౌకర్యాలు కల్పించబడనున్నాయి.

అదేవిధంగా రూ.67.70 లక్షలతో సముద్రంలో పంజరం ద్వారా చేపల పెంపకం, లైఫ్జాకెట్లు, సోలార్ లైట్లు, రోటో మోల్డ్ ఐస్ బాక్సులు, భద్రతా పరికరాలు సమకూరుస్తామని తెలిపారు. సముద్ర తీరం కోత సమస్యను తగ్గించేందుకు మొక్కల పెంపకాన్నీ చేపడతామని చెప్పారు.దేశవ్యాప్తంగా 100 సెంటర్లు, ఆంధ్రప్రదేశ్లో 15, జిల్లాలో 2 సెంటర్లు ఏర్పాటవుతుండగా వాటిలో ఒకటి మన ప్రాంతానికి రావడం ం.మత్స్యకారులకు జీవనోపాధి అవకాశాలు మాత్రమే కాకుండా వాతావరణ సమాచారం, చేపల నిల్వ సదుపాయాలు కూడా అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు. మత్స్యకారులకు జీవనోపాధి అవకాశాలు మాత్రమే కాకుండా వాతావరణ సమాచారం, చేపల నిల్వ సదుపాయాలు కూడా అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు. కాటేపల్లి శివాలయాన్ని రూ.22 కోట్లతో టెంపుల్ టూరిజం స్పాట్గా అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మహాశివరాత్రి, కార్తీకమాసం సందర్భంగా ఇక్కడికి వచ్చే వేలాది భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

# పరిగి బస్టాండ్ వద్ద క్రొత్త సిమెంట్ రోడ్డు ప్రారంభం

## హిందూపురం శాసన సభ్యులు పద్మభూషణ్ శ్రీ నందమూరి బాలకృష్ణ గారి ఆదేశాల మేరకు



హిందూపురంఎల్లో సింగం

హిందూపురం పట్టణంలో స్థానిక పరిగి బస్టాండ్ వద్ద క్రొత్తగా వేసిన సిమెంట్ రోడ్డును ప్రారంభించిన మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిగి బస్టాండ్ కి రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉండడం వలన మునిసిపల్ జనరల్ నిధుల నుండి రూ. 26.50 లక్షలు వెచ్చించి క్రొత్తగా సిమెంట్ రోడ్డును నిర్మించడం జరిగింది. ఈ క్రొత్త రోడ్డు నిర్మించడం వలన చుట్టుప్రక్కల ఉన్న బెంగళూరు రోడ్డు, అంబేద్కర్ నగర్, పరిగి నుండి రాకపోకలకు చాలా అనుకూలంగా ఉందని తెలియజేశారు. శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సహకారం చొరువు తో త్వరలోనే మరిన్ని నిధులు నుండి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, రాష్ట్ర కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ బేవనహల్లి ఆనంద్, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి, కౌనిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఇర్షాద్ అహమ్మద్, హజ్ కమిటీ మెంబర్ డైమండ్ బాబా, టీడీపీ నాయకులు సుమో సీనా, అమర్ నాథ్, చంద్ర మోహన్ యాదవ్, హిదయతుల్లా, వెంకటేష్ రెడ్డి, ప్రవీణ్, రామాంజినేయులు, ఇందాద్, బుల్లెట్ జియాఉల్లా తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమాలలో సమస్యల పరిష్కారం చేయాలని వినతి పత్రం



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో ఉన్న పార్వతీపురం మండలం రావికోన గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తాగడానికి మంచి నీటి సదుపాయం కల్పించాలని,విజయనగరం ఉమ్మడి జిల్లా మెంటాడ మండలం ఆంధ్ర గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమ బాలురు వసతి గృహంలో విద్యార్థులు చదువుకోవడానికి తరగతి గదులు లేక వసతి గృహాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అదనపు భవనాలు ఏర్పాటు చేయాలని పలు విద్యార్థుల సమస్యలు వసతి గృహాల సమస్యలు తరుచూ వినిపిస్తున్నాయి. సమస్యలు పరిష్కారం చేయాలని పార్వతీపురం ఐటిడిఏ ఏపీవో పి. మురళిధర్ గార్కి గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్ల సురేష్ వినతి పత్రం అందజేశారు.

# పన్నుల వసూళ్ళలో అలసత్వం వహిస్తే చర్యలు....

## పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పన్నుల వసూళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి హెచ్చరించారు. బుధవారం అన్ని సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ ఆఫీసర్ లతో ఇంటి పన్నులు, కులాయి పన్నులు మరియు ఖాళీ స్థలముల పన్నుల వసూళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది మరియు రెవెన్యూ విభాగపు సిబ్బంది ప్రతిరోజూ ఉదయం 8 గంటల కు కార్యాలయంలో హాజరై వారి సచివా లయ పరిధిలోగల డిమాండ్ కు అనుస రించి ఇంటి పన్నులు, ఖాళీ స్థలముల పన్నులు మరియు కులాయి పన్నులు వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలముల పన్నులు చెల్లించని యజమానుల స్థలాలలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల ని ఆదేశించారు. సచివాలయ పరిధిలో గల ఖాళీ స్థలములను గుర్తించి వాటికి వెంటనే పన్నులు విధించాలని కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు. పన్నుల వసూళ్ల విషయంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ మరియు రెవెన్యూ ఆఫీసర్ ప్రతిరోజు పర్యవేక్షించి రిపోర్టును అందజేయాలని పురపాలక కమిషనర్ ఎల్ రామలక్ష్మి సూచించారు.

# శానిటేషన్ వర్కర్లకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి



సీతంపేట సెప్టెంబర్ 3 (ఎల్లోసింగం)

సీతంపేట ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్లకు పెండింగ్ లో ఉన్న పీ.ఎఫ్ డబ్బులు లు వెంటనేచెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.వి.ఎస్ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్అండ్ సూపర్వైజర్, సెక్యూరిటీ, పెస్ట్ కంట్రోల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతకాంట్రాక్టర్ పీఎఫ్ బకాయిలు పెట్టి ఉన్నాడనివాటిని వెంటనే చెల్లించాలి అన్నారు. ఈకార్యక్రమంలోఏఐటీయూసీజిల్లాఅధ్యక్షులుసింహాద్రి దుర్గారావు, సి.పి.ఐ. పార్టీ జిల్లాకార్యవర్గ సభ్యులుఈ.వి. నాయుడుతదితరులుపాల్గొన్నారు.

# శ్రీవారి సేవా ట్రైనర్స్, గ్రూప్ సూపర్ వైజర్లకు నూతన సాఫ్ట్‌వేర్

- **పారదర్శకంగా తిరుమలలో బిగ్, జనతా క్యాంటీన్లు కేటాయింపు**
- **టీటీడీ ఛైర్మన్ బీఆర్‌నాయుడు**

తిరుమల (ఎల్లో సింగం)

తిరుమల శ్రీవారి దర్శనార్థం విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్ వైజర్లు, ట్రైనర్స్‌తో నిరంతర శిక్షణ ఇవ్వనున్నట్లు, ఇందుకోసం నూతన సాఫ్ట్‌వేర్ రూపొందించినట్లు టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్‌నాయుడు చెప్పారు. అదేవిధంగా తిరుమలలో పారదర్శకంగా బిగ్, జనతా క్యాంటీన్లు కేటాయించినట్లు ఛైర్మన్ తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో బుధవారం ఛైర్మన్, ఈవో జె. శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సివిఎస్వో శ్రీమురళికృష్ణతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సూచనల మేరకు టీటీడీలోని శ్రీవారి సేవలో పలు సంస్కరణలు తీసుకువచ్చినట్లు తెలిపారు. శ్రీవారి భక్తులకు స్వచ్ఛంధంగా సేవలు అందించేందుకు శ్రీవారి సేవను 2000 సంవత్సరంలో కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ జయేంద్ర సరస్వతి స్వామివారి చేతుల మీదుగా తిరుమలలో ప్రారంభించారన్నారు. శ్రీవారి సేవ ప్రారంభించి ఇప్పటికే 25 సంవత్సరాలు పూర్తి కావస్తోందని, ఈ 25 సంవత్సరాలలో తిరుమల, తిరుపతిలలో దాదాపు 17 లక్షల మంది శ్రీవారి సేవకులు స్వచ్ఛంధంగా శ్రీవారి సేవలో పాల్గొన్నట్లు చెప్పారు. శ్రీవారి సేవకులకు శ్రీవారి దర్శనం, లడ్డూ ప్రసాదం, వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు. రోజుకు దాదాపు 3,500 మంది శ్రీవారి సేవకులు తిరుమలలోని అన్ని విభాగాలలో తమ సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం ఈవో మాట్లాడుతూ,..ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, భక్తులకు మేరుగైన సౌకర్యాలు కల్పించడం, తిరుమల పవిత్ర కాపాడటంలో భాగంగా గత 14 నెలలుగా టీటీడీలో అనేక సంస్కరణలు చేపట్టిందని ఈవో శ్రీ జె. శ్యామలరావు అన్నారు. ఇందులో భాగంగా క్యూ లైన్లు, పారిశుద్ధ్యం, కల్యాణకట్ట, లగేజి కౌంటర్లు, అన్నప్రసాదాలు, శ్రీవారి సేవకులతో నిరంతరాయంగా అన్నప్రసాదాల పంపిణీ చేస్తున్నామన్నారు. లడ్డూ, అన్నప్రసాదాల నాణ్యత, రుచిపై భక్తుల నుండి ప్రశంసలు అందుతున్నదన్నారు. గ్రూప్ సూపర్ వైజర్స్‌ఈ విభాగంలో 45 – 65 సంవత్సరాల వయసు ఉన్న శ్రీవారి సేవలు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. తిరుమలలోని వివిధ విభాగాలలో సేవకులు అందించే సేవలను వీరు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి గ్రేడింగ్ రూపంలో అధికారులకు నివేదిస్తారు. తద్వారా సేవకులు మరింత క్రమశిక్షణ, నిబద్ధతతో సేవలు అందించేందుకు అవకాశం ఉంటుంది. వీరి సేవా కాల పరిమితి 15 రోజులు, 30 రోజులు, 90 రోజులు, విద్యార్హత: కనీసం డిగ్రీ పూర్తి చేసి ఉండాలి

**పారదర్శకంగా బిగ్ మరియు జనతా క్యాంటీన్లు కేటాయింపు – అదనపు ఈవో**

తిరుమలలో పారదర్శకంగా బిగ్ మరియు జనతా క్యాంటీన్లు కేటాయించినట్లు, ఇందుకోసం నూతన పాలసీ తయారు చేసి, నిపుణుల కమిటీతో ఆయా సంస్థల కార్యకలాపాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన సంస్థలకు మాత్రమే క్యాంటీన్లు కేటాయించినట్లు అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....

– తిరుమల శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల



ఆహార అవసరాలకు అనుగుణంగా ప్రస్తుతం పది (10) బిగ్ క్యాంటీన్లు మరియు ఆరు (6) జనతా క్యాంటీన్లు ఉన్నాయన్నారు. ప్రస్తుతం 5 బిగ్ %డ% 5 జనతా క్యాంటీన్లకు 2025 జూన్ 14వ తేదీన నోటిఫికేషన్ ఇచ్చి, సీల్డ్ %జూ×% దరఖాస్తులను టీటీడీ ఆహ్వానించిందని, ఇందులో టీటీడీ నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిశీలించి క్రింది సంస్థలకు కేటాయించినట్లు వివరించారు.

**బిగ్ క్యాంటీన్లు:**

1 శ్రీవత్స బిగ్ క్యాంటీన్ – అడయార్ ఆనంద భవన్ స్వీట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై

2 కౌస్తుబం బిగ్ క్యాంటీన్ – ధంతూరి గ్రూప్ ఆఫ్ హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్

3 సందీప బిగ్ క్యాంటీన్ – ప్రిజం హాస్పిటాలిటీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్

4 సప్తగిరి బిగ్ క్యాంటీన్ – సంకల్ప్ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్, అహ్మదాబాద్

5 శ్రీ వెంకటేశ్వర బిగ్ క్యాంటీన్ – శ్రీ సుఖ్‌సాగర్ హాస్పిటాలిటీ సర్వీసెస్, నవీ ముంబై

జనతా క్యాంటీన్లు

జనతా క్యాంటీన్ – త్రివర్గ ఫుడ్ అండ్ బేవరేజెస్, విజయవాడ 2) పి,ఎసి – జనతా క్యాంటీన్ – శ్రీ రాఘవేంద్ర వెజ్ రెస్టారెంట్, హైదరాబాద్

3 సిమ్స్ జనతా క్యాంటీన్ – సంతోష్ ధాబా ఎక్స్‌క్లూజివ్ ఏ సి (సంతోష్ కాజిల్), హైదరాబాద్

4 ) %ఎఎజ% జనతా క్యాంటీన్ – శ్రీదేవి హాస్పిటాలిటీ సర్వీసెస్, నవీ ముంబై,5 ఎం ఎం టీ జనతా క్యాంటీన్ – పృథ్వీ హాస్పిటాలిటీ సర్వీసెస్, పూణే. ఈ కార్యక్రమంలో వీజీవోలు శ్రీ రామ్ కుమార్, సురేంద్ర, డిప్యూటీ జి ఎం ఐటీ శ్రీ వెంకటేశ్వర్లు నాయుడు, ఇతర టీటీడీ ఐటీ విభాగం మరియు జియో ప్రతినిధులు పాల్గొన్నారు.

# విమర్శలు కాదు, నిజాలు మాట్లాడు

## అవినీతికి అడ్డు చెప్పడంతోనే తనపై వ్యక్తిగత విమర్శలు

- **అవినీతిపై చర్చించేందుకు తాను సిద్ధం**
- **టిడిపి కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి సవాల్**




ప్రొద్దుటూరు (ఎల్లో సింగం)

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని వైసిపి నాయకుల అవినీతికి అడ్డు చెప్పడంతోనే తనపై వ్యక్తిగత విమర్శలకు దిగడం సరికాదని ఎవరు అవినీతి పరులు బ్లాక్ మై లైఫ్ ఎవరనేది తేల్చేందుకు చర్చకు సిద్ధమని టిడిపి కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి గారు బుధవారం సరిగ్గా టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ వైస్ చైర్మన్ సిఎస్ ఖాజా మొహుద్దీన్ చేసిన ఆరోపణలపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపాలిటీలో వైసిపి నాయకులు అభివృద్ధి పనుల పేరుతో అవినీతిని అడ్డుకున్నందుకే తనపై వ్యక్తిగత విమర్శలు చేశారని విమర్శించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఖాజా గతం గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. తాను ఖాజాను ఎక్కడ బ్లాక్ మెయిల్ చేశానో స్పష్టం చేయాలన్నారు. బ్లాక్ మెయిల్ చేసే సంస్కృతి వైస్ చైర్మన్ ఖాజా దని తనది కాదన్నారు. అసాంఘిక కార్యకలాపాలు నడిపే ఖాజా తనను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. భారత్ హాలు పై పిటిషన్లు పెట్టి బ్లాక్మెయిల్ చేసింది ఎవరు అని ప్రశ్నించారు. సి బిల్లుల గురించి ఇంతవరకు మాట్లాడాలి కాజా ఇప్పుడు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేవలం గడుపుకోవడానికి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. వైసిపి అసమ్మతి నేతలుగా ఉన్న సమయంలో మైనార్టీ నాయకుడిగా ప్రోత్సహించాము తప్ప తాను ఎప్పుడు బ్లాక్మెయిల్ చేసింది లేదన్నారు. తన నుండి సాయం పొందిన ఖాజా తనపై బ్లాక్ మెయిల్ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రొద్దుటూరు మున్సిపాలిటీ అభివృద్ధి నిరోధకులు వైసిపి నాయకులు అని తమ కాదన్నారు. అభివృద్ధి పేరుతో అవినీతి చేశారని విమర్శించారు. తనపై చేసిన ఆరోపణలపై స్థానిక శివాలయం కూడలిలో చర్చించేందుకు సిద్ధమని ఆయన సవాలు విసిరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు తలారి రమేష్ షేక్ నూరి పల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో బ్రెయిన్ హెల్త్ క్లినిక్ ప్రారంభం







పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో బ్రెయిన్ హెల్త్ క్లినిక్ ను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర బుధవారం ప్రారంభించారు. నీతి ఆయోగ్ ప్రాజెక్ట్ బృందం డిల్లీ నుండి వర్చువల్ గా బ్రెయిన్ హెల్త్ క్లినిక్ కార్యక్రమాన్ని ప్రసారం చేసి కార్యాచరణ అంశాలపై వివరించారు. జిల్లా ఆసుపత్రి నుండి కలెక్టర్, ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ అధికారులు ఈ ఆన్లైన్ ప్రజెంటేషన్ ను వీక్షించారు. బ్రెయిన్ హెల్త్ క్లినిక్ లో అందుబాటులోకి రానున్న సేవలపై జిల్లా ఆసుపత్రి వైద్య బృందంతో వారు చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక జీవన ప్రపంచంలో మానవుని జీవనశైలి విధానాలు క్రమేణా పలు మానసిక రుగ్మతలు, ఒత్తిడులకు దారి తీస్తున్న నేపథ్యంలో బ్రెయిన్ హెల్త్ పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాల్సిన ఆవశ్యకత ఉందనీ, నాడీ వ్యవస్థకు సంబంధించిన సమస్యల్లో మైగ్రేన్(పార్శ్వ బాధ) కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని, అలాగే ఎపిలెప్సీ(ఫిట్స్), ఆటిజం, డిప్రెషన్ కు లోనవ్వడం మొదలగు మానసిక సమస్యలు రోజు రోజుకీ పెరుగుతున్న నేపధ్యంలో బ్రెయిన్ హెల్త్ క్లినిక్ సేవలు అందుబాటులోకి రావడం శుభ పరిణామం అన్నారు. ముఖ్యంగా పార్వతీపురం మన్యం లాంటి ఆశావహ జిల్లాకు బ్రెయిన్ హెల్త్ క్లినిక్ సేవలు ఎంతగానో అవసరం ఉందని ఇక్కడ నెలకొన్న గిరిశిఖర, మారుమూల గ్రామీణ, సరిహద్దు గ్రామాలు, ప్రజల జీవన ప్రమాణాలు దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు బ్రెయిన్ హెల్త్ క్లినిక్ సేవలను అందుబాటులోకి తీసుకు వస్తున్నందున జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డా. నాగభూషణరావు, ఎన్సీడి జిల్లా ప్రోగ్రాం అధికారి డా. జగన్మోహనరావు, సూపరిండెంటెంట్ డా. నాగశివజ్యోతి, సైకియాట్రిస్ట్ డా. రష్మిత, వైద్యాధికారులు డా శ్యామల, డా. కౌశిక్, ప్రజాప్రతినిధులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వైటీసీ స్కిల్ కాలేజ్ లో ఉచిత కంప్యూటర్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

సీతంపేట సెప్టెంబర్ 3 (ఎల్లో సింగం)

సీతంపేట ఐటిడిఏ పరిధిలో గల వైటీసీ స్కిల్ కాలేజ్ లో 4నెలలు ఉచిత శిక్షణ ఇవ్వడం అవుతుంది అని ఉచితభోజనం మరియు వసతి సదుపాయం కూడా కలదుశిక్షణ తరువాత జాబ్ కూడా ఇవ్వటం జరుగుతుందిఅన్నారు. దీని కోసం ఇంటర్ మరియు డిగ్రీ ఆ పైచదివిన స్టూడెంట్స్ అందరూ అర్హులే అర్హత కలిగినయువతి యువకులు సెప్టెంబర్ 12లోపు వారి యొక్కడాక్యుమెంట్స్ తీసుకొని వైటీసీకి రాగలరు అని ఐటిడిఏపిఓ ఆదేశాలు మేరకుట్రైనింగ్ (ట్రేడ్స్ : టూరిజం హాస్పిటాలిటీ ఐటి మరియుఐటిఎస్ (సాఫ్ట్వేర్) పూర్తి వివరాలు నిమిత్తం ఈ దిగువతెలిపిన ఫోన్ నెంబర్లు సంప్రదించాలని తెలిపారు .6303464426, 9542778064

# సి.ఈ.డి.ఎం ఉచిత శిక్షణతో మెగా డి.ఎస్.సి లో సత్తా చాటిన మైనారిటీలు

- 152 మంది మైనారిటీలకు ఉపాధ్యాయ ఉద్యోగాలు
- పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీలకు ఉచిత శిక్షణ
- ఆన్ లైన్ లో కూడా శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు
- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి

అమరావతి ఎల్లో సింగం

కేంద్ర, రాష్ట్రస్థాయిలో జరిగే వివిధ ఉద్యోగ పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ అభ్యర్థులకు సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్(సిఈడియం) ద్వారా ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. మెగా డి ఎస్ సి లో సిఈడిఎం ద్వారా శిక్షణ తీసుకొని 152 మంది ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైనట్లు బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అల్పసంఖ్యాక వర్గాల అభ్యున్నతి కోసం1994లో తెలుగుదేశం ప్రభుత్వం సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సిఈడియం) ను స్థాపించడం జరిగిందని అన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్రంలో కర్నూలు, గుంటూరు, విశాఖపట్నం లలో మూడు ప్రాంతీయ కార్యాలయాలు కూడా నిర్వహించబడుతున్నాయ ని పేర్కొన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో కేంద్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే ఉద్యోగాలకు జరగబోయే పోటీ పరీక్షల కోసం సంసిద్ధమయ్యే మైనారిటీ విద్యార్థులకు ప్రముఖ కోచింగ్ సెంటర్లలో ఉన్న నైపుణ్యమైన సిబ్బంది ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి విడుదల చేసిన మెగా డిఎస్సీ పరీక్షలకు సిఈడిఎం పర్యవేక్షణలో 1780 మంది మైనారిటీ అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో 1200 మందికి పైగా అభ్యర్థులు అర్హత మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించడం జరిగిందన్నారు. ఉచిత శిక్షణను సమర్థవంతంగా వినియోగించుకుని, విజయం సాధించిన 152 మంది మైనారిటీ అభ్యర్థులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో విద్యార్హత ధ్రువపత్రాల పరిశీలన కు హాజరై ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధం గా ఉన్నారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. సిఈడిఎం ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధం గా ఉన్నారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. సిఈడిఎం ద్వారా ఉచిత శిక్షణను వినియోగించుకొని విజయం సాధించి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన 152 మందికి మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో త్వరలో సన్మానించబోతున్నట్లు తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిఈడియం ను మరింత సమర్దవంతం గా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలను కార్యాచరణ బద్ధంగా అమలు చేస్తున్నట్టు తెలిపారు. అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఎక్కువ మందికి సులభంగా సేవలు చేరేందుకు, ఆన్ లైన్ లో కూడా శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమానికి, ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వము కట్టుబడి ఉందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# పీపీపీ మోడల్ లో లిడ్ క్యాప్ భూముల అభివృద్ధి

- విజయవాడ, తిరుపతిలో మల్టీ పర్పస్ కాంప్లెక్స్ ల నిర్మాణం
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి / వెలగపూడి సచివాలయం,ఎల్లో సింగం (

లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడడంతోపాటు వాటిని పీ.పీ.పీ మోడల్ లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుధవారం నాడు అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్ పై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సమీక్షలో తిరుపతి, విజయవాడలో మల్టీపర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణంపై మంత్రికి అధికారులు పవర్ పాయింట్ ప్రజేంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తిరుపతి ఎస్వీ ఆటో నగర్ లోని 4.5 ఎకరాలు, విజయవాడ ఆటో నగర్ లో 1 ఎకరా లిడ్ క్యాప్ సలాల్లో మల్టీ పర్పస్ కమర్షియల్ కాంప్లెక్స్ ల నిర్మాణం చేసే అంశంపై సమీక్షలో సుధీర్ఘంగా చర్చించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి విధి, విధానాలు



రూపొందిస్తామని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ సమీక్షలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, సోషల్ వెల్ఫేర్ సెక్రటరీ ఎం. ఎం. నాయక్, లిడ్ క్యాప్ ఎండీ ప్రసన్న వెంకటేష్, ఈడీ టీవీఎస్ ప్రసాదరావు,సునీల్ రాజ్ కుమార్, లిడ్ క్యాప్ మేనేజన్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర విలేకరిని పరామర్శించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర.



పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం నియోజకవర్గం పరిధిలోని సీతానగరం మండల విశాలాంధ్ర విలేఖరి రమేష్ ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర బుధవారం పరామర్శించారు. ఇటీవల ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన రమేష్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పలకరించారు. రమేష్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. తొందరగా కోలుకొని విధుల్లో చేరాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# మహిళలకు అండగా ఉండేది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే

- కావలి పట్టణంలో వైభవంగా స్త్రీ శక్తి కార్యక్రమం
- కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకిష్ణారెడ్డి

కావలి ఎల్లో సింగం (

మహిళలకు అండగా ఉండేది తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమేనని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి పట్టణంలో బుధవారం నిర్వహించిన స్త్రీ శక్తి కార్యక్రమం విజయవంతమైంది. వేలాదిగా మహిళలు పాల్గొని ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. మొదటగా, ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి సెల్ఫీ పాయింట్ నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీగా చేరుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అక్కడి నుండి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ స్త్రీలు సృష్టికి మూలమన్నారు. ఇంటి ఇల్లాలు ఆనందంగా ఉంటే ఆ ఇంటి వాతావరణం సుఖశాంతులతో నిండి ఉంటుందని, అందుకే తల్లిని శాస్త్రం ఆరు చేతులు కలిగిన శక్తిగా వర్ణించిందని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారకరామారావు నుంచి నేటి వరకు తెలుగు దేశంపార్టీ మహిళల అభ్యున్న తికి కట్టుబడి ఉందని గుర్తుచేశారు. 1988లో మహిళలకు ఆస్తులపై హక్కులు కల్పించడంలో ఎన్టీఆర్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, అనంతరం చంద్రబాబు నాయుడు హెూదాలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన వివరించారు. గ్యాస్ సిలిండర్లు, స్టౌలు అందజేసిన తొలి ప్రభుత్వం టిడిపీ అని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు, భూమి హక్కులు మహిళల పేరుమీదే ఇచ్చే విధానాన్ని ప్రారంభించిందని గుర్తుచేశారు. డాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా మహిళలకు పొదుపు అలవాటు, రుణాల సౌకర్యం కల్పించబడిందని తెలిపారు. భవిష్యత్తులో వడ్డీ లేని రుణాలు రూ.10 లక్షల వరకు అందించే పథకం అమలులోకి వస్తుందని హామీ ఇచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కొనసాగుతుందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల సబ్సిడీని నేరుగా మహిళల ఖాతాల్లో జమ చేసే ఆలోచనలో ఉన్నారని వెల్లడించారు. అదేవిధంగా, విద్యార్థుల చదువుల కోసం ప్రతి పిల్లవాడికి రూ.13,000 రూపాయల ఆర్థిక సాయం, యూనిఫాంలు, షూ, పుస్తకాల పంపిణీ జరుగుతోందని తెలిపారు. మహిళలు ఓటు శక్తితో సమాజంలో మార్పు తేవగలరని ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చెప్పారు. నాకు మీరు ఇచ్చిన మద్దతు, ప్రేమ, ఆశీస్సులతో కావలి అభివృద్ధికి నేను మీ ఇంటి బిడ్డగా ఎల్లప్పుడూ కాపాడుతానని ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి హామీ ఇచ్చారు. తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి మాట్లాడుతూ కావలిని కాపు కాసే నాయకుడు మనకు దొరకటం అదృష్టమని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి గురించి గొప్పగా వివరించింది. ఇలాంటి ఎమ్మెల్యేలు కావలికి పరిచయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ధన్యవాదాలు తెలిపింది. చంద్రబాబు గారు మహిళలకు అందిస్తున్న పథకాలను సందర్భంగా వివరించింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..




# న్యూ పీపుల్ షూ మార్ట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:

పార్వతీపురం పట్టణంలోని పాత బస్టాండ్ జంక్షన్లో వలి రెడ్డి జగదీష్ లక్ష్మీ దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ పీపుల్ షూ మార్ట్ ను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు.వ్యాపారం విజయవంతంగా సాగాలని ఆర్థికంగా ఉన్నత స్థానం సాధించాలని జగదీష్ దంపతులకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను షాప్ యజమాని జగదీష్ ఘనంగా సత్కరించారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు మహిళలకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామీణాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 14 నెలలో కొడవలూరు మండలంలో 3 కోట్ల 45 లక్షలతో అభివృద్ధి పనులు.
- యల్లాయపాళెం గ్రామంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి ఘన స్వాగతం.
- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇళ్ళు నిర్మించి యిస్తుంది,
- పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తలపెట్టిన పి4 కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం అవసరం.
- గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకల కారణంగానే పేదల ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరుగుతుంది.
- అధికారులతో సమన్వయం చేసుకొని స్థానిక సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలి.

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



యల్లాయపాలెం ఎల్లో సింగం

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే గుంతల మయంగా వున్న రోడ్లను బాగు చేస్తామన్న ఎన్నికల నాటి హామీని ఆచరణలో అమలు చేసి చూపిస్తున్నామన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. కొడవలూరు మండలం యల్లాయపాలెంగ్రామంలో 1 కోటి 10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రోడ్ల ప్రారంభోత్సవం మరియు శంఖుస్థాపన కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారికి స్థానిక నాయకులు ఆత్మీయ స్వాగతం పలికారు. యల్లాయపాళెం గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ఆమె ప్రారంభోత్సవం చేశారు. అనంతరం 40 సంవత్సరాల నుంచి నిర్మాణానికి నోచుకోని 65 లక్షలతో దాసరి పాళెం వద్ద మెయిన్ రోడ్డు, 10 లక్షలతో ముస్లిం కాలనీలో సిసి కం బిటి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా అవసరమన్న వాస్తవాన్ని గుర్తించి కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 14 నెలల కాలంలో కొడవలూరు మండలంలో 3 కోట్ల 45 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఆమె వివరించారు. ఎన్నికల ప్రచార సందర్భంగా ప్రజలకు యిచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కృషి చేస్తున్నామన్నారు. యల్లాయపాలెం పంచాయితీ పరిధిలోని రామాపురంలో గుంతల మాయమై వున్న రోడ్డును 10 లక్షల రూపాయలతో పునర్నిర్మాణం, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి సహకారంతో 10 లక్షల ఎంపి లాడ్స్ ద్వారా యల్లాయపాళెం గ్రామ స్మశానవాటిక ప్రహారి గోడ నిర్మాణ పనుల గురించి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ప్రస్తావించారు. పాటూరు - యల్లాయపాళెంల మధ్య అధ్వానంగా వున్న రోడ్డు నిర్మాణానికి 40 లక్షలతో ప్రతిపాదనలు పంపివున్నామని త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. పల్లెపండుగ అనే కార్యక్రమం ద్వారా గ్రామీణాభివృద్ధికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ గార్లకు ఆమె కృతజ్ఞతలు తెలియ చేసారు. అధికారులతో సమన్వయం చేసుకొని పెన్షన్, రేషన్ కార్డులు తదితర స్థానిక సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని కోరారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తలపెట్టిన పి4 కార్యక్రమంలో నాయకుల భాగస్వామ్యం అవసరమని నిరు పేదలను గుర్తించి వారికి సహాయ పడవలసిందిగా ఆమె స్థానిక నాయకులకు సూచించారు. గత ప్రభుత్వ అస్పష్ట, అసమర్ధ నిర్ణయాల కారణంగా అర్హులకు సకాలంలో ఇళ్ళు, ఇళ్ల స్థలాలు కేటాయించలేక పోతున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విచారణకు ఆదేశించామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు.ప్రతి ఒక్కరికి ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొడవలూరు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ కేతు వెంకటరమణారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జీవీయన్ శేఖర్ రెడ్డి, %ూాజూ% చైర్మన్ వంశీధర్ రెడ్డి, ఎంపీటీసీ గరికపాటి రాజా, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాఘవేంద్ర, భూలోకం విజయ్ కుమార్ మరియు టిడిపి క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## ఒకరి నేత్రధానం ఇద్దరి జీవితాలకు వెలుగు

### డిప్యూటీ హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ




కలకడ ఎల్లో సింగం

ఒకరినేత్రధానం ఇద్దరి జీవితాలకు వెలుగు ఇస్తుందని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అన్నారు. కలకడ పి. హెచ్. సి. వైద్యులు డాక్టర్ మోహన్, డాక్టర్ మల్లికార్జున వారి ఆధ్వర్యంలో 40వ జాతీయ నేత్రధాన పక్షోత్సావాలలో (ఆగష్టు 25నుండి సెప్టెంబర్ 8వరకు )భాగంగా డి. ఎమ్. హెచ్. ఓ వారి ఆదేశాల మేరకు జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ జయభారతి అధ్యక్షతన మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నేత్రధానం యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత, ఎవరు నేత్రధానం చేయవచ్చు, ఎవరిని సంప్రదించాలి అనే అంశాలపై డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా డిప్యూటీ. హెచ్. ఈ. ఓ మహమ్మద్ రఫీ మాట్లాడుచు మనదేశం లో నేటికీ 1.2మిలియన్ ల మంది కార్నియల్ అందత్వం తో బాధ పడుచున్నారని, ప్రతీ సంవత్సరము 20వేల నుండి 30వేల కొత్త కేసులు ఈ కార్నియల్ అందత్వ%శీ% తో నమోదు అవుచున్నాయి. కార్నియ అంటే కంటి నల్ల గుడ్డు పైన పారదర్శకంగా ఉండే పొర. ఈ పొరకు ఏదైనా గాయం అయి లేదా అంటు వల్ల స్వచ్ఛత పోతే కంటి చూపు పాక్షికంగా లేదా పూర్తిగా పోయి అందత్వం వస్తుంది. దీనినే కార్నియల్ బ్లాయిండ్నెస్ అంటారు. ఈ కార్నియల్ అందత్వానికి కారనాలు కార్నియాకు దెబ్బ లేదా గాయం కావడం, పోషకాహర లోపం, అంటువ్యాదులు సంభవించడం, రసాయనిక చర్యల వల్ల జరుగు ప్రమాదాలు, జన్యు పరమైన జబ్బులు, ఆపరేషన్ తరువాత వచ్చే ఇన్ఫెక్షన్లు కావచ్చు. పోగొట్టుకున్న కంటి చూపును చికిత్స ద్వారా లేదా నేత్ర దానం ద్వారా పొందవచ్చు. కార్నియల్ అందత్వం నివారించతగినది లేదా చికిత్స చేయతగినది. నేత్రధానానికి అర్హత ఏ వ్యక్తి అయినా స్త్రీ కానీ పురుషుడు కానీ ఏ మతానికి చెందిన వారైనా నేత్రధానం చేస్తున్నట్టు ప్రకటించిన లేదా ప్రకటించక పోయిన కళ్ల ను దానం చేయవచ్చు. నేత్రధానం చేయుటకు సమీపంలో ఉన్న కంటి బ్యాంకు వారిని సంప్రదించాలి. ఏ వయసు వారైనా,కళ్ళజోడు పెట్టుకునే వారు, షుగర్ బి. పి, ఉబ్బసం వ్యాధులతో బాధపడే వారు కూడా నేత్ర దానం చేయవచ్చు. కంటి శుక్లల ఆపరేషన్ చేయించుకున్న వారు కూడా నేత్రధానం చేయవచ్చు. ఈ దానం చేయుటకు ఒకే ఒక షరతు ఏమంటే కార్నియ స్వచంగా, ఆరోగ్యాంగా ఉండాలి.మరణించిన ఆరు గంటల లోపు నేత్రలను తీయవలసి ఉంటుంది. అందుకే చనిపోయిన వెంటనే దగ్గర లోని ఐ బ్యాంకు వారికి సమాచారం ఇవ్వాలి. మరణించిన వ్యక్తి వద్ద ఫ్యాన్ లు ఆపి వేయాలి. ఏ. సి. లేదా కూలర్ లు ఆన్ చేసి ఉంచాలి. తడపిన దూది ని ఐస్ తో పాటుగా మూతబడిన కంటి పైన ఉంచాలి. తలకింద తలగడ పెట్టి తల ఎత్తు గా ఉండేలా చూడాలి. నేత్రధానం చేసిన వ్యక్తి నుండి రక్త పరీక్ష కు గాను 10ఎమ్. ఎల్ రక్తాన్ని తీస్తారు. శిక్షణ పొందిన వ్యక్తి స్టేరైలు పద్ధతి ద్వారా కళ్ళను బయటకు తీస్తారు. దీనివల్ల ముఖం పై ఎలాంటి మచ్చ పడదు. ముఖం వికృతంగా మారదు. నేత్రధానం వల్ల ఇద్దరు దృష్టి హీనులకు నేత్ర జ్యోతి లభిస్తుంది. ఎందుకంటే అందత్వం లో గల ఒక వ్యక్తి కి, దానం లభించిన ఒక కన్నుని మాత్రమే దానంగా ఇవ్వడం జరుగుతుంది. కంటి బ్యాంకు లో ఉన్న వెయిటింగ్ లిస్ట్ ప్రకారం అవసరం ఉన్న రోగికి కబురు పెట్టడం జరుగుతుంది. దానం చేయబడిన నేత్రాలను ఎన్నడూ అమ్మడం జరగదు.కార్నియ పొందిన వ్యక్తి పేరును రహస్య0గా ఉంచుతారు.కావున నేత్రధాన ఉద్యమం లో పాల్గొని ప్రజలను చైతన్యం చేద్దాం.ఈ సంవత్సరము తీమ్ నేత్రధానం చేద్దాం ప్రతీ రోజు హీరోలుగా ఉందాం.నేత్రదానాన్ని కుటుంబ వారసత్వంగా పాటించి ఇద్దరి అంధులకు చూపుని ఇద్దాం.అనంతరం నేత్రధాన అవగాహనా ప్రతిజ్ఞ ను విద్యార్థులు చే చేయించి కరపత్రాలు పంపిణీ చేశారు.మరియు ఆవిష్కరణ చేశారు. నినాదలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జయభారతి, ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రామ్ అధికారి పుష్ప కుమారి, అధ్యాపకులు రమణడిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ రాజమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు భారతీయ సంస్కృతీ సాంప్రదయాలకు ప్రతీక

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి



భారతీయ సంస్కృతీ సాంప్రదాయలకు గణేష్ ఉత్సవాలు ప్రతీక అని, భారతదేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా హిందువులు వినాయక చవితి పండుగ, విశేషపూజల అనంతరం గణేష్ నిమజ్జనం ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. కర్నూలు నగరంలోని చిన్న అమ్మవారి శాల ఎదురుగా ఉన్న మెంజిన్ బజార్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మహారాజ్ ఉత్సవ విగ్రహంకు బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మెంజిన్ బజార్ గణేష్ యూత్ సభ్యులు లగిశెట్టి విశ్వనాధం, కిషోర్, ఆనంద్, మంజు, సతీష్, పవన్ లు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి ఘన స్వాగతం పలికి పురోహితులచే ఉత్సవ గణనాధునికి విశేషపూజలు చేయించారు. ఈ సందర్బంగా బైరెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు భవిష్యత్ తరాల కోసం నేటి యువత కాపాడుకోవాల్చిన బాధ్యత ఉందన్నారు. ఈ పూజల్లో రాయలసీమ ఉద్యమ నాయకులు రాథోడ్ సీమ కృష్ణ, సురేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



తాడికొండ తుళ్ళూరు మండలం పెదపరిమి లో రాష్ట్ర ప్రభుత్వంవిద్య ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యంలో అమరజీవి పొట్టి శ్రీ రాములు 58 అడుగుల కాంస్య విగ్రహం - స్మృతి వనం - ఆడిటోరియం శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఏలూరు జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు(కె.కె.బాబు), కైకలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,దైతగుంజ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నల్లబర్లీ కొనుగోళ్లు సెప్టెంబర్ లోగా పూర్తి చేయండి

## వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



- మార్క్‌ఫెడ్, కంపెనీలకు మంత్రి ఆదేశాలు
- రైతులకు పారదర్శకంగా కొనుగోళ్లు
- రాబోయే సీజన్‌కు నల్లబర్లీ నిషేధం
- సిసిఐతో ప్రత్తి కొనుగోలు సెంటర్లు అక్టోబర్ 1 నుంచి
- పరిస్థితులపై ఐదవ బ్లాక్‌లో సమీక్ష

అమరావతి, ఎల్లో సింగం

రాష్ట్రంలో రైతులు పండించిన నల్లబర్లీ పొగాకు కొనుగోళ్లు ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరకు నల్ల బర్లీ పొగాకు కొనుగోళ్లు పూర్తి అవ్వాలని మార్క్ ఫెడ్ అధికారులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని ఐదవ బ్లాక్ లో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఉన్నతాధికారులతో పొగాకు, ప్రత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతు శ్రమ వృథా కాకుండా, మార్కెట్‌లో సమయానికి పంట కొనుగోళ్లు జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. రైతు ప్రయోజనం దృష్టిలో పెట్టుకుని పారదర్శకంగా కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వాణిజ్య కేంద్రాల్లో ఎటువంటి అవినీతి, ఇబ్బందులు చోటుచేసుకోకుండా ప్రత్యేక పర్యవేక్షణ బృందాలను నియమించామని, రైతు శ్రేయస్సే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

రాష్ట్రంలో నల్లబర్లీ పొగాకును 80 మిలియన్ కిలోలు పండించటం జరిగిందని, ఇప్పటివరకు 22 కంపెనీలు 40 మిలియన్ కిలోలు కొన్నారని, అదే విధంగా 15 మిలియన్ కిలోలు ఏపీ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు మొత్తం 55 మిలియన్ కిలోలు కొనడంతో ఇంకా 20 మిలియన్ కిలోలు ప్రయివేట్ కంపెనీ వారు అత్యవసరంగా ఈ నెల చివరి లోగా కొనాలని ఆదేశించారు. మిగిలిన 5 కిలోలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేస్తుందన్నారు. 2025-26 రబి సీజన్ లో నల్లబెర్లి పొగాకు ను ఎవరు పండించకూడదని ఇందుకోసం 740 జీవో విడుదల చేసామన్నారు. కంపెనీలతో ఎంఓయూలు చేసుకున్న రైతులు మాత్రమే తెల్ల బర్లీ పోగాకును పండించాలని అన్నారు. నల్ల బర్లీ పంటను వేయకుండా రైతులు శనగలు, మినుములు, పెసలు, జొన్నలు, మొక్కజొన్న వంటి పంటలను వేయాలని మంత్రి సూచించారు. ఖరీఫ్ సీజన్లో పండించే ప్రత్తి కొనుగోలుపై సీసీఐ దృష్టి సారించాలిఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో ప్రత్తి సాధారణ సాగు విస్తీర్ణం 5.28 లక్షల హెక్టార్లు కాగా 4.02 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయబడిందని మరియు దాదాపు 7.12 లక్షల మెట్రిక్ టన్నుల ప్రత్తి దిగుబడి అంచనా వేశామన్నారు.ఖరీఫ్ సీజన్లో పండినటువంటి ప్రత్తి పంటను కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కనీస మద్దతు ధర కలిగేలా రైతుల వద్ద ప్రత్తిని కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇందుకోసం తగిన చర్యలను చేయాలని అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు.

# సాగర్ వరద జలాలను సద్వినియోగం చేసుకోవాలి

## నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ "ఆళ్ళ"





ఈదర ఎన్.ఎస్.పి. రెగ్యులేటర్ దగ్గర విడుదల అవుతున్న సాగర్ జలాలను పరిశీలించిన నీటి సంఘాల ప్రతినిధులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దశాదిశా నిర్దేశంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి విడుదలవుతున్న వరద జలాలలో నుంచి ఆయకట్టులోని త్రాగునీటి చెరువులను నింపి సద్వినియోగం చేసుకోవాలని ఇచ్చిన పిలుపు మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ 3వ జోన్ లోని శాసనసభ్యులు విశేషకృషి వలన నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ తెలంగాణ ప్రభుత్వానికి చేసిన విజ్ఞప్తి మేరకు 3వ జోన్ కు 1300 క్యూసెక్ ల నీటిని విడుదల చేయడం జరిగింది. ఈరోజు ఉదయం ఆగిరిపల్లి మండలం ఈదర దగ్గర ఉన్న నూజివీడు మేజర్ కి.మీ 0.000, మాచవరం మేజర్ కి.మీ 0.000 నుంచి దిగువకు విడుదలవుతున్న సాగర్ జలాలను నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, స్థానిక డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొల్లి శ్రీనివాసరెడ్డి, నూజివీడు ఎన్.ఎస్.పి. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.సీతారావమ్మ, ఆగిరిపల్లి మండలం టిడిపి అధ్యక్షులు నక్కనబోయిన వేణు తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ డ్యామ్ నుండి 280 కిలోమీటర్లు ప్రయాణించి సాగర్ జలాలు 3వ జోన్ కి వస్తున్నాయని వీటితో నూజివీడు మేజర్, మాచవరం మేజర్ లోని కొన్ని చెరువులకు మాత్రమే సాగర్ జలాలు వెళ్ళాయని ఇంకా బాపులపాడు మేజర్, నూజివీడు ఎక్స్టెన్షన్ మేజర్ చివరి ప్రాంతంలో ఉన్న త్రాగునీటి చెరువులను నింపవలసి ఉన్నందున ఎగువన ఉన్న ఆయకట్టుదారులు, రైతులు నీటి సంఘాల ప్రతినిధులు సహకరించి నీటి వృథాను అరికట్టి సాగర్ జలాలను ఆయకట్టు చివరి ప్రాంతానికి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రస్తుతం నూజివీడు మేజర్ కు 200 క్యూసెక్కులు, మాచవరం మేజర్ కు 150 క్యూసెక్కులు ఇవ్వటం జరుగుతుందని పై ప్రాంతంలో సమన్వయం చేసుకొని ఈ డిశ్చార్జిని ఇంకా పెంచడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ యర్రా వెంకట శ్రీనివాసరావు, నున్న డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు వెంకటేశ్వరరావు, సర్పంచులు బెక్కం రాజగోపాల రావు, దొండపాటి ఏసుపాదం, పి.ఎ.సి.ఎస్. అధ్యక్షులు నల్లజర్ల హరిబాబు, ఎన్.ఎస్.పి. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు వై.నవీన్ బాబు, కే.ప్రసన్నకుమార్ ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న వనమా రాఘవ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం(

కొత్తగూడెం చుంచుపల్లి షీ టీం పోలీస్ స్టేషన్ పక్కన బొమ్మిడి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ వినాయక విగ్రహ మండపంలో ఈరోజు హెూమ కార్యక్రమంలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ తన.వెంట మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా గణేష్ మండప కమిటీ సభ్యు బొమ్మిడి శ్రీకాంత్ యాదవ్, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, పెయింటర్ రాజేష్, తలగు అశోక్, బాదావత్ శ్రీకాంత్, కాంట్రాక్టర్ కోటి, బంధుగుల శ్రీధర్, అచ్చ నరేందర్, కరాటే శీను, సాయి, లడ్డు, వివేక్, బబ్లు, పవన్, దీపక్, సాయి, వంశీ, సాయి, విగ్నేష్, కిషోర్, బాల, విజయ్, నాగరాజు, పొట్టి నాగరాజు, విజయ్, శివ, నాగ దుర్గా వెంకట్, నరేందర్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి దేవస్థానంకు చెందిన ప్రచార రథాన్ని ప్రారంభించిన పూసపాటి అదితి విజయలక్ష్మి



విజయనగరం నియోజకవర్గం ఎల్లో సింగం న్యూస్

పైడితల్లి అమ్మవారి దేవస్థానంకు చెందిన ప్రచార రథాన్ని ఈరోజు శ్రీ పైడితల్లి అమ్మవారి కోవెల వద్ద ప్రారంభించిన శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు .అమ్మవారి పండుగకు జరగబోయే కార్యక్రమాలను తేదీల వారీగా ఉత్తరాంధ్రలో ప్రతి మండలంలో తెలియజేస్తూ ఈ రథం తిరుగుతుందని. ఈ నెల 12 తేదీన ఉదయం 9:30 గంటలకు పంధిరి రాటతో పండుగ ప్రారంభమై, అదే రోజు శ్రీ పైడిమాంబ మండల దీక్ష (41 రోజులు) ప్రారంభమవుతుంది. 02-10-2025న అర్ధ మండల దీక్ష (21 రోజులు) ప్రారంభమవుతుంది. 06-10-2025న తొలేళ్ళ ఉత్సవం, 07-10-2025న సిరిమాను ఉత్సవం, 14-10-2025న తెప్పోత్సవం, 21-10-2025న ఉయ్యాల కంబాల మరియు 22-10-2025న పండుగ ముగింపు కార్యక్రమం చండీ హెూమం, పూర్ణాహుతి (వనం గుడి వద్ద) తో పూర్తికానుంది.

## ముఖ్యమంత్రి బహిరంగ సభకు తరలి వెళ్లిన ఐఎన్టీయూసీ నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం (సెప్టెంబర్ 3 )

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు ప్రారంభోత్సవం చేసిన అనంతరం దామరచర్ల లో భారీ బహిరంగ సభ లో పాల్గొన్నారు, వారితోపాటు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమానికి ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లిన ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, సూపర్వైజర్లు,డిఎల్ఆర్ కార్మికులు,మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేశారులి

# పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం

## పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వేంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగామయి తదితరులు ముఖ్యమంత్రితో పాటు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి ముందుగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు బచ్చల నరసమ్మ, రమణల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం సభలో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2 లక్షల 5 వేల 297 ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని వివరించారు.ఇప్పటికే 1 లక్ష 5 వేల లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయాన్ని జమ చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులకు మొత్తం రూ. 5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.గతంలో వైఎస్ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహాలు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, ఆ తర్వాత పది సంవత్సరాల పాటు ఆగిపోయిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ పునరుద్ధరించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదల కోసం సన్నబియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.నూతన గృహప్రవేశాల సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టగానే చిరు జల్లులు కురవడం దేవుని ఆశీర్వాదాలుగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. బెండలపాడు గ్రామానికి మొత్తం 312 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దామచర్ల బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు..పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ .ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారు

వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చాం ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నాం పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనన్నకు ఇచ్చాం సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించాం నా అంచనా తప్పలేదు.ఆయన శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్థవంతంగా చేశారు పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది పేదరికం మాకు ఎక్స్ కర్షన్ కాదు.. అది మా జీవన విధానం పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు రేషన్ కార్డులు ఇచ్చాం.. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం లక్ష కోట్లు దోచుకున్నాయన కుటుంబ సభ్యులు ఒకరికొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు బావ, బామ్మర్ది, అన్న చెల్లి ఇంటిల్లిపాది ఎవరికి వారు కత్తులు బల్లాలు తీసుకుని వీపులో పొడుచుకుంటున్నారు ఎంత సంపాదిస్తే ఏం లాభం.. దోపిడీకి సొమ్ము వాళ్ల కుటుంబంలో చిచ్చు పెట్టింది ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు.. వాళ్లు వాళ్లు కొట్టుకుని మన పేర్లు తీసుకున్నరు మేమేదో వాళ్ల వెనక, వీళ్ల వెనక ఉన్నామని అంటున్నారు 2023 లోనే ఆ కాల నాగును కట్టెతో కొట్టి చంపేశా..ఇప్పుడు ఆ చచ్చిన పామును చంపాల్సిన అవసరం నాకుందా? బీఆరెస్ అనే కాలకూట విషం ఉన్న కాలనాగును ప్రజలు డిసెంబర్ 3, 2023 న బండరాయితో మోది బొంద పెట్టారు.మీ పంపకాల్లో పంచాయతీ వస్తే కుటుంబ పెద్ద దగ్గరకు వెళ్లండి తెగకపోతే కులపెద్ద దగ్గరికి పోండి అక్కడ కూడా తెగకపోతే మంత్రగాడి దగ్గరకు పోండి అంతే తప్ప మీ కుటుంబ పంచాయతీలో మమ్మల్ని లాగకండి మాకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.. సన్న బియ్యం ఇచ్చే పని ఉంది. మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే.. విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుంది 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నాం 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాది చదువుకోండి.. చదువుకు ఏం కావాలో నన్ను అడగండి ఎవరో సాయం చేయాలని ఎదురుచూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలి కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదు పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది.. పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.






# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## బెండలపాడులో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

చంద్రుగొండ మండలం.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల గృహాలను ప్రారంభించి వారితో ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి, మెహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగామయి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆదర్శం**

సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి స్వంత గృహం కల్పించేందుకు ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తోందని వివరించారు.

ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇండ్లు మంజూరయ్యాయని, అందులో 2.05 లక్షల ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందని తెలిపారు.

ఇప్పటికే 1.05 లక్షల లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా ఆర్థిక సహాయం జమ చేశామని, మొత్తం రూ.5 లక్షలు నాలుగు విడతల్లో మంజూరు అవుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బెండలపాడు గ్రామానికి 312 ఇండ్లు మంజూరయ్యాయని ఆయన ప్రకటించారు.

**పేదల సంక్షేమమే లక్ష్యం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని హైలైట్ చేశారు.

వైఎస్ఆర్ హయాంలో పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని గుర్తుచేశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పేద కుటుంబాలకు రూ.5 లక్షల గృహనిర్మాణ సహాయం అందిస్తున్నామని చెప్పారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గృహనిర్మాణ శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పేదరికాన్ని పారద్రోలడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ రాజ్యంలో పేదోడి సొంతింటి కలను నిజం చేస్తామని అన్నారు.

**విద్యతోనే తలరాత మారుస్తాం**

“మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే” అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి కేటాయించామని, రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఏటీసీ (అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు.



**ఖమ్మం జిల్లా ప్రాధాన్యత**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఎప్పుడూ ప్రత్యేక ప్రాధాన్యతను పొందుతుందని, కీలక శాఖలన్నీ ఈ జిల్లాలోనే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పదేళ్లపాటు ఇందిరమ్మ రాజ్యం కొనసాగి పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుందని స్పష్టం చేశారు.

**అధికారులు పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి. గౌతమ్ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాహుల్, ట్రైనింగ్ కలెక్టర్ సౌరభ్ శర్మ తదితర అధికారులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్హత ఉంటే గ్రేడ్-3 క్లర్క్ పోస్టులకు అర్హత

- గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన నిర్మాణాత్మక సమావేశం మేరకు నిర్ణయం
- సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ
- త్వరలోనే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వుల విడుదల

సింగరేణి భవన్ ఎల్లో సింగం

గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్-3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గుర్తింపు కార్మిక సంఘంతో జరిగిన 51 వ నిర్మాణాత్మక సమావేశంలో జరిగిన చర్చల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో త్వరలోనే సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం, అనంతరం డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో త్రైపాక్షిక ఒప్పందం చేసుకోనుంది. అనంతరం దీనికి సంబంధించిన ఉత్తర్వులు వెలువడ నున్నాయి. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్గా మాత్రమే పనిచేసే అవకాశం దక్కేది. అయితే 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్ / మెకానికల్ / ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్ / వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతల కు తగిన ఉద్యోగాలు కల్పించడానికి అంగీకరించారు. తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ -3 క్లర్కు ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే ఒకవేళ మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్ 3 క్లర్కు పోస్టు అభ్యర్థిత్వానికి పరిశీలించడం జరుగుతుంది. ఇదీ నేపథ్యం... ఈ ఏడాది జూన్ 27వ తేదీన జరిగిన డైరెక్టర్ (పర్సనల్) స్థాయి నిర్మాణాత్మక సమావేశంలో గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేసిన ప్రతిపాదనపై యాజమాన్యం స్పందించి ఒక అధ్యయన కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ వారు ఈ అంశంపై లోతుగా చర్చించి నివేదికను సమర్పించారు. దీనిపై సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ సానుకూలంగా స్పందిస్తూ ఇకపై గని ప్రమాదాల్లో మృతి చెందిన కార్మికుల పట్ల సానుభూతితో స్పందించి వారి కుటుంబంలో డిగ్రీ విద్యార్హతలు గల వారసులకు గ్రేడ్ 3 క్లర్కు పోస్టు కు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే జరగబోయే ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాల అనంతరం ఉత్తర్వులు వెలువడనున్నాయి. సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.




# పొట్నూరు రత్నాజీకి పట్టాభిషేకం

- గొల్లపూడి బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం,
- ముఖ్య అతిథులుగా రంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల,
- శృంగవరపుకోట నియోజకవర్గం నుండి భారీగా తరలి వెళ్లిన తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు,

శృంగవరపుకోట ఎల్లో సింగం ప్రతినిధి :-

శృంగవరపుకోట నియోజకవర్గం లో దశాబ్దాల కాలంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా మాజీ సర్పంచ్ గా మండల నాయకుడుగా పార్టీ పేరుని తన పేరుగా మార్చుకొని ఎటువంటి కార్యక్రమం అయినా నేనున్నానంటూ భరోసా ఇస్తూ తన నెత్తిన వేసుకొని నడిపించే పొట్నూరు రత్నాజీ సేవలను పార్టీ గుర్తించి దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించి తెలుగుదేశం పార్టీని నమ్మిన వారికి నమ్మకద్రోహం ఉండదు అనే మాట ఇప్పుడు ప్రతి ఒక్కరి నోటా వినిపిస్తోంది నిన్న మొన్నటి వరకు టిడిపి పార్టీలో సామాన్య కార్యకర్తగా ఉన్న పొట్నూరు రత్నాజీ కి దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,అతనికి పదవి బాధ్యతలు అప్పగించటం దీనికి ఉదాహరణ అని పార్టీ వర్గాలు అంటున్నా, శృంగవరపుకోట నియోజకవర్గం కొత్తవలస మండలం దాసరి వారి పాలెం గ్రామానికి చెందిన పొట్నూరు రత్నాజీ బుధవారం ఉండవల్లి బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో శృంగవరపుకోట శాసనసభ్యురాలుకోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో బీసీ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.ఉమా,దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా పొట్నూరు రత్నాజీ తో ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి శృంగవరపుకోట నియోజకవర్గం లో గల ఐదు మండలాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ముందస్తుగా ఉండవల్లి కార్యాలయానికి చేరుకొని ఏర్పాటులను చేశారు ఈ సందర్భంగా పొట్నూరు రత్నాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మానవ వనరులు మరియు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ సభ్యురాలు కోళ్ల లలిత కుమారి, తనపై నమ్మకంతో దాసరి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారని వారికి నేను ఎల్లవేళలా రుణపడి





ఉంటానని తన పదవీ కాల సమయంలో దాసరి కులస్తుల తో పాటు కార్పొరేషన్ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాం ప్రసాద్,ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు,పీఏసీఎస్ చైర్మన్ కోళ్ల శ్రీను, చింతలపాలెం సర్పంచ్ మాకిన సీతారాం పాత్రుడు కొత్తవలస టిడిపి మండల అధ్యక్షులు గొరపల్లి రాము, కొట్యాడ రమణ మూర్తి, బొబ్బిలి అప్పారావు మాస్టర్ మరియు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా ను సందర్శించిన. షిఫాలి కుమార్

## ఐ.ఆర్.టి.ఎస్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియాను సందర్శించిన షిఫాలి కుమార్ ఐ.ఆర్.టి.ఎస్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వేని.కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్చంతో మరియు శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా షిఫాలి కుమార్ ఐ.ఆర్.టి.ఎస్. ఆర్.సి.హెచ్.పి మరియు జేవిఆర్ సిహెచ్పిల నందు రైలు సర్వీస్ ద్వారా బొగ్గు రవాణా గురించి కొత్తగూడెం ఏరియా జిఎం ఎం. షాలెం రాజుని అడిగి తెలుసుకున్నారు.
ఈ యొక్క కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలెం రాజు.తో పాటు ఎస్ఓటు జిఎం జీ.వి. కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కె. సూర్యనారాయణ రాజు, ఆర్.సి.హెచ్.పి ఎస్ఈ (ఈ అండ్ ఎం) షైక్



కరీముల్లా ఇతర రైల్వే అధికారులు మరియు ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

# జనార్ధన్ మరణం సిపిఐ పార్టీకి తీరంలోటు

## సంస్మరణ సభలో ఎమ్మెల్యే కూనంనేని ఎస్.కె సాబీర్‌ష జిల్లా కార్యదర్శి




కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం (అర్బన్) రామవరం వన్నందాస్ గడ్డ శాఖ వన్ సిపిఐ కార్యదర్శి సూరిమేనేని జనార్ధన్ మరణం సిపిఐ పార్టీకి తీరని లోటని కొత్తగూడెం శాసనసభ్యులు ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాష లు ఆవేదన వ్యక్తం చేశారు. వన్నం దాస్ గడ్డ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపిల అధ్యక్షతన ఏర్పాటుచేసిన సంస్మరణ సభలోవారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి సిపిఐ శాఖ సెక్రెటరీగా కొనసాగుతూ అనేక ఒడిదుడుకులు ఎదురైన తను నమ్మిన సిద్ధాంతం కోసం ,తానున్న ప్రాంతంలో పార్టీ నిర్మాణం కోసం కృషి చేసిన సూరీమేని జనార్ధన్ అభినందనీయుడని అలాంటి వ్యక్తి మరణం ఆయన కుటుంబానికె ఈ ప్రాంత,పార్టీకి తీరని లోటని వారు అన్నారు. ఆయన నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం మనమందరం కట్టుబడి ఉండి ఆయన ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అని అన్నారు. అనంతరం ఆయన స్నేహితులు సూరినేని కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ చేసిన పుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. సూరి మేని జనార్ధన్ కుటుంబం అంటే ఇది కమ్యూనిస్టు కుటుంబమని, కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ఆ కుటుంబాన్ని అంటిపెట్టుకొని ఉంటుందని వారికి ఎలాంటి ఆపదలు కష్టాలు వచ్చినా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ఆ కుటుంబాన్ని అంటిపెట్టుకొని ఉంటుందని వారికి ఎలాంటి ఆపదలు కష్టాలు వచ్చినా అండగా నిలుస్తుందని ఈ ప్రాంత కమ్యూనిస్టు నాయకులు వారి కుటుంబాన్ని నిరంతరం గమనిస్తూ ఉండాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సరిగంటి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జములయ్య,ఫయుం, జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపి కృష్ణ, ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామారం బ్రాంచ్ డివిజన్ కార్యదర్శి మండల రాజు, సహాయ కార్యదర్శి గుత్తుల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ యూసఫ్, బోయిన విజయ్, సత్యనారాయణ చారి, సీనియర్ నాయకులు టూ ఇంక్లైన్ శాఖ కార్యదర్శి మహమ్మద్ అంకుష్, సర్పంచ్ గుగులోత్ నగేష్, ఉప సర్పంచ్ సింగిరాల రమేష్, ఆది మల్లయ్య, బయ్యన ఈశ్వరయ్య, దాట్ల శ్రావణ్, కొరిమి సురేష్,, సావటి స్వామి, ఖయ్యుం, ఎస్కె జలీల్, మర్రి కృష్ణ, తొగరునరేందర్, కమల్, జి శంకర్, గంటాడి కోటేశ్వరరావు, అజ్మీరా బాలాజీ నాయక్, అల్లకొండ గోపి, దిలీప్, ఎర్రవల్లి శంకర్,మహిళా సంఘం నాయకురాలు కే,రత్నకుమారి, మహబూబి, షాహిన్, మద్దెల విజయలక్ష్మి కైసర్, కుటుంబ సభ్యులు సూరిమేని రామారావు, సూరి మేని భాను ప్రకాష్, స్నేహితులు దిండిగాల సాయిలు, శంకర్,

# గెలుపు ఒక చరిత్ర, హామీలు అమలు ఇంకో చరిత్ర

**- అందుకే సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభ**
**- ప్రభుత్వ విప్ కాల్వ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**
**- ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో సభా స్థలికి భూమి పూజ**
**- కార్యక్రమంలో పాల్గొన్న మూడు పార్టీల కీలక నాయకులు, ఎమ్మెల్యేలు**

రాష్ట్రంలో 164 స్థానాలతో అధికారంలో రావడం ఒక చరిత్ర అయితే 15 నెలల కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఇంకో చరిత్ర అని.. ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యే దగ్గుపాటి, పరిటాల శ్రీరామ్ అన్నారు. సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోత్సవ సభను అనంతపురంలో జరగనుండగా ఇందుకు సంబంధించిన సభాస్థలికి ఇవాళ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, బీజేపీ నేతలు రాజేష్, సందిరెడ్డి శ్రీనివాసులు, కాపు రామచంద్రారెడ్డి, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు, కూటమి పార్టీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 15 నెలల్లో 5 కీలక హామీలు నెరవేర్చమన్నారు. ఇంకో హామీ నెరవేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో నెరవేర్చిన హామీలను ఏడాది గడవకముందే నెరవేర్చడం అన్నది అత్యంత సాహసోపేతమైన నిర్ణయం అన్నారు. జగన్ విధ్వంసకర పాలనలో పది లక్షల కోట్లు అప్పులు మిగిల్చిపోతే.. దానిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఊహించని విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. మరో 15 సంవత్సరాలు ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని ప్రజలు కూడా భావిస్తున్నారన్నారు. 15 నెలల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అందుకే ప్రజలంతా సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అంటున్నారన్నారు. ఈనెల 10న బహిరంగ సభ నిర్వహించబోతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు 164 మంది ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. మొత్తం 3.50లక్షల మంది ఈ సభకు హాజరయ్యేలా ప్రణాళికలు చేస్తున్నట్టు చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ పాలన సాగుతోందన్నారు. ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చి.. ఆ సంతోషాన్ని పంచుకునేందుకు సక్సెస్ మీట్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. గతంలో మూడు పార్టీ కలిసి మంచి విజయాన్ని సాధించామని.. ఇప్పుడు హామీల అమలుపై మేమంతా కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ పండుగలో పాల్గొనేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు పార్టీల నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. మరోవైపు టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొనకండ్ల రాజేష్, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినట్టుగా మా పార్టీలు కలిసి





సుపరిపాలన అందిస్తామని.. ఇప్పుడు చెప్పిన ప్రకారమే అది చేసి చూపిస్తున్నామన్నారు. మరో 15ఏళ్ల పాటు ఈ ఐక్యత ఉంటుందని.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైలు సేవల మెరుగుదలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రతిపాదనలు అమలు చేయండి

మా డివిజన్ల పరిధిలో రైల్వే ప్రయాణికుల సౌకర్యాలు, రైలు సేవలు మెరుగు పరిచేందుకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రతిపాదనలు అమలు చేయండని రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ కమిటీ మెంబర్లు నాగేశ్వరావు, ఎ. వెంకటరంగయ్యలు కోరారు. బుధవారం సికింద్రాబాద్ రైల్వే భవనంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్ అధ్యక్షతన రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ మెంబర్స్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పక్షాన జెడ్. ఆర్. యు. సి. సి మెంబర్స్ నాగేశ్వరావు, వెంకటరంగయ్యలు పాల్గొని ఈ విధంగా ప్రతిపాదనలు చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూగుంతకల్లు నుంచి విజయవాడ మధ్య పగటిపూట ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ ప్రతిపాదన చేశామని, ప్రస్తుతం గుంతకల్లు, నంద్యాల నుంచి విజయవాడకు పగటిపూట రైళ్లు లేవన్నారు.రాష్ట్ర రాజధాని అమరావతికి విజయవాడ ప్రవేశ ద్వారం. చాలా మంది రాజధానిలో తమ పని కోసం ఒకరోజు పర్యటన చేసి అదే సాయంత్రం తిరిగి రావడానికి ఇష్టపడతారని, ప్రజలు సాధారణంగా నల్లమల ఘాట్ విభాగం గుండా రోడ్డు ప్రయాణానికి దూరంగా ఉంటారని, వారు సురక్షితమైన, నమ్మదగిన ప్రయాణ మార్గంగా రైల్వేలను ఇష్టపడతారన్నారు.బేతంచెర్ల స్టేషన్ (గుంతకల్ డివిజన్) వద్ద రైళ్లు ఆపడానికి అభ్యర్థన చేశామని, కోవిడ్ కు ముందు, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్, అమరావతి ఎక్స్‌ప్రెస్‌లు బేతంచెర్లలో షెడ్యూల్ ప్రకారం స్టాప్‌లను కలిగి ఉండేవని, కోవిడ్ తరువాత, ఈ స్టాప్‌లను తొలగించారని, బేతంచెర్లలో సుమారు లక్ష జనాభా ఉందని, భారతదేశం అంతటా నాప, గ్రానైట్ స్లాబ్‌లలో దాని ప్రధాన వ్యాపారానికి ప్రసిద్ధి చెందిందని, ఇది పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ, మరో మూడు సిమెంట్ ఫ్యాక్టరీలకు దగ్గరగా ఉందని, బేతంచెర్లలో రైలు స్టాప్‌లను పునరుద్ధరించడం స్థానిక ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్టేషన్ అభివృద్ధి అవసరం. రెండవ ప్లాట్‌ఫారమ్, ప్రయాణీకుల షెల్టర్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సౌలభ్యం, భద్రతను మెరుగుపరుస్తుందని, నంద్యాల, తిరుపతి మధ్య పగటిపూట ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతిపాదన చేశామన్నారు.పగటిపూట కనెక్టివిటీ లేదని, ప్రస్తుతం నంద్యాల నుండి తిరుపతికి పగటిపూట ఎక్స్‌ప్రెస్ రైళ్లు లేవని, ప్రజలు రాత్రిపూట ప్రయాణించవలసి వస్తుందని, లేదా రోడ్డు రవాణాపై ఆధారపడవలసి వస్తుందని, బస్సు ప్రయాణం తక్కువ సురక్షితమైనదని, ఎక్కువ అలసట కలిగించేదన్నారు. ముఖ్యమైన యాత్రికుల కేంద్రం తిరుపతి భారతదేశంలో అత్యధికంగా సందర్శించే యాత్రా కేంద్రాలలో ఒకటని, నంద్యాల, కర్నూలు సమీప ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు తిరుపతికి క్రమం తప్పకుండా ప్రయాణిస్తారని, ప్రత్యేకంగా పగటిపూట రైలు యాత్రికులకు అనుకూలమైన, సురక్షితమైన ప్రయాణాన్ని అందిస్తుందన్నారు. పర్యాటకం, ఆర్థిక వ్యవస్థకు మద్దతు-మెరుగైన రైలు కనెక్టివిటీ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుందని, తిరుపతి, నంద్యాలలోని హోటళ్ళు, రవాణా నిర్వాహకులు, చిన్న వ్యాపారాలకు ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.. కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ (గుంతకల్ డివిజన్)లో లిఫ్ట్



ప్రాథమిక సౌకర్యాల కోసం అభ్యర్థ చేశామని, యాక్సెసిబిలిటీ సమస్యలు- స్టేషన్ ప్రధాన రహదారి నుండి ఎత్తులో ఉందని, వృద్ధులైన రైలు ప్రయాణీకులు, పిల్లలు, సామాను మోసుకెళ్ళే వ్యక్తులు స్టేషన్ వరకు ఎక్కడం చాలా కష్టంగా ఉంటుందని, లిఫ్ట్ యాక్సెస్‌ను సులభతరం చేస్తుందని, ప్రయాణీకులకు మరింత అనుకూలంగా ఉంటుందని సమావేశంలో చెప్పామని వారు అన్నారు.ప్రయాణీకుల సౌకర్యాలు, ప్రస్తుతం, స్టేషన్‌లో సరైన తాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు లేవని, ప్రయాణీకుల సౌకర్యం, సౌకర్యానికి ఈ ప్రాథమిక సౌకర్యాలను అందించడం చాలా ముఖ్యమన్నారు.నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సూచనల మేరకు నంద్యాల రైల్వే స్టేషన్ అభివృద్ధికి ప్రతిపాదన చేశామని స్టేషన్ వద్ద మినరల్ వాటర్ ప్లాంట్, ప్లాట్‌ఫారమ్ వద్ద వేచి ఉన్న ప్రయాణీకులకు సురక్షితమైన శుభ్రమైన త్రాగునీరు, సులభంగా లభించదన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణీకులకు మెరుగైన సేవ లభిస్తుందని, టాయిలెట్ల పునరుద్ధరణ, స్టేషన్‌లో ఉన్న టాయిలెట్లు పాతవి కావడం వల్ల ప్రయాణీకులకు అనుకూలంగా లేవని, పరిశుభ్రతను కాపాడుకోవడానికి, ప్రయాణికులకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడానికి పునరుద్ధరణ అవసరమన్నారు.డెమో రైలులో టాయిలెట్లు (నంద్యాల-రేణిగుంట) - ప్రస్తుతం, నంద్యాల నుంచి రేణిగుంట మధ్య నడుస్తున్న డెమో రైళ్లలో టాయిలెట్ సౌకర్యాలు లేవని, రైలు ప్రయాణం చాలా దూరం ఉండటం వల్ల, ప్రయాణీకులు, ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారరని, రైలు. ప్రయాణీకుల సౌలభ్యం కోసం ఈ డెమో రైళ్లలో టాయిలెట్లు ఏర్పాటు చేయాలని సమావేశంలో కోరామని రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేటివ్ మెంబర్లు నాగేశ్వరావు, వెంకటరంగయ్యలు తెలిపారు.

# ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ ఆధ్వర్యంలో నిర్వాసితులతో ఆందోళన నిర్వహించాం

శృంగవరపుకోట, ఎల్లో సింగం

అనంతరం ప్రత్యేక ఉప కలెక్టర్ మురళి నిర్వాసితులను ఉద్దేశించి మాట్లాడాలని కోరాను మురళి గారికి జిందాల్ చేసిన అన్యాయాలు అక్రమాలు కంపెనీ కడతారని ఉద్యోగలుస్తారని షేర్లు ఇస్తారని నమ్మి భూములు ఇచ్చి మోసపోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరగా ప్రత్యేక ఉప కలెక్టర్ మురళి మాట్లాడుతూ ఇంతవరకు నిర్వాసితుల



బాధలు సమస్యలు విన్నాను చాలామంది మా భూములు మాకు తిరిగి ఇస్తే జీవనోపాసాగిస్తామని చెప్పారు చాలా సమస్యలు తెలియజేశారు మీరు చెప్పిన డిమాండ్లన్నీ జిందాల్ యాజమాన్యం దంచుతాను వారు చెప్పే సమాచారాన్ని బట్టి తదుపరి చర్యలకు ఉపక్రమిస్తామని తెలియజేశారు ప్రత్యేక ఉపకారకర్తరుకు చల్లా జగన్ ధన్యవాదాలు తెలిపారు

# మంత్రి కందుల దుర్గేష్ కృషితో త్వరలోనే కానూరు

- ఉసురుమిల్లి రహదారి నిర్మాణ పనులు
- రూ. 3 కోట్లతో దెబ్బతిన్న రహదారికి మరమ్మత్తులు
- రహదారి నిర్మాణ ప్రతిపాదనలు ప్రభుత్వం అంగీకరం





నిడదవోలు: ఎల్లో సింగం

మంత్రి కందుల దుర్గేష్ కృషితో నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలంలోని కానూరు నుండి ఉసురుమిల్లి వరకు దెబ్బతిన్న 2 కి.మీ రహదారి పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి.రూ. 3 కోట్లతో చేపట్టే ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇప్పటికే సంబంధిత సీసీ రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు ఆమోదం పొందాయని, ఇప్పటికే పనులు ప్రారంభించామని.. వర్షాభావ పరిస్థితుల వల్ల పనులు ఆలస్యం అయ్యాయని మంత్రి వల్ల పనులు ఆలస్యం అయ్యాయని మంత్రి దుర్గేష్ వివరించారు. వీలైనంత త్వరగా పనులు తిరిగి ప్రారంభించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సే తమకు ముఖ్యమని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో మరిన్ని రహదారుల నిర్మాణాన్ని చేపడతామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.

# ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధులుగా పనిచేయండి

- ఎమ్మెల్యే ప్రశాంతమ్మ సమక్షంలో విడవలూరు, పార్లపల్లి, వరిణి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం.
- మాది రైతు సంక్షేమ ప్రభుత్వం.
- ముఖ్యమంత్రితో మాట్లాడి రెండో పంట ధాన్య సేకరణకు ప్రయత్నిస్తాను.
- రైతులతో మమేకమై ప్రభుత్వ సబ్సిడీలు ఇతర సంక్షేమ పథకాలు రైతులకు వివరించండి.

-ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు ఎల్లో సింగం

వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. విడవలూరు గ్రామంలోని సాయిబాబా కళ్యాణ మండపంలో విడవలూరు, పార్లపల్లి, వరిణి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. విడవలూరు సొసైటీ ఛైర్మన్ గా పొన్నలూరు పురంధర్ రెడ్డి సభ్యులుగా చింతగింజల కృష్ణ, తిరకాల నాగేశ్వరరావు పార్లపల్లి సొసైటీ ఛైర్మన్ గా వేగూరు చంద్ర , సభ్యులుగా బత్తిన రామసుబ్బారెడ్డి, %జ౧% కామేశ్వరమ్మ, వరిణి సొసైటీ ఛైర్మన్ గా కొడిమెర్ల వెంకటేశ్వర్లు, సభ్యులుగా నాటారు విజయకుమార్, కుడుముల వెంకటస్వామి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి మాత్రమే సాధ్యమన్నారు. వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, డైరెక్టర్లు ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధులుగా పనిచేయాలని పదవులు స్వీకరించిన నాయకులకు ఆమె దిశా నిర్దేశం చేశారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ రైతులకు అండగా నిలవాలని కోరారు. అన్నదాతలకు ప్రభుత్వం అందించే సబ్సిడీలు ఇతర సంక్షేమ పథకాల ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. చంద్రబాబు నాయుడు గారి పాలనలో రైతులు సుభిక్షంగా వున్నారని గతంలో ఎన్నడూ లేని విధంగా జలాశయాలు నీళ్లతో కళ కళ లాడుతున్నాయన్నారు. గత సీజన్లో రైతుల నుంచి ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు ధాన్య సేకరణ చేయడమే కాకుండా ధాన్యం సేకరణ చేసిన 24 గంటలలో హమాలీ కూలీలతో సహా చెల్లించిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రితో మాట్లాడి రెండో పంటకు సంబంధించిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా కృషి చేస్తానన్నారు. ఎన్నికల సందర్భంగా చెప్పిన సూపర్ సిక్స్ లో దాదాపు 90 శాతం అమలు చేశామని రైతులను ఆదుకునేందుకై అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, తెలుగుదేశం నాయకులు చెముకుల శ్రీనివాసులు, పాశం శ్రీహరి రెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి, సత్యంరెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి, ఆవుల వాసులతో పాటు టిడిపి క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు భారతీయ సంస్కృతీ సాంప్రదయాలకు ప్రతీక ....

## ఎమ్మెల్యే బేబినాయన



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

భారతీయ సంస్కృతీ సాంప్రదాయలకు గణేష్ ఉత్సవాలు ప్రతీక అని, భారతదే శంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా హిందు వులు వినాయక చవితి పండుగ, విశేష పూజల అనంతరం గణేష్ నిమజ్జనం ఎంతో భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. బుధవారం బొబ్బిలి పట్టణం లోని చీపురుపల్లి వీధి లో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దశావతార గణపతులను ఎమ్మె ల్యే బేబినాయన దర్శించుకున్నారు.హిందూ ఉత్సవ సమితి సభ్యులు పువ్వుల శ్రీనివాసరావు స్వాగతం పలికి పురోహితులచే ఉత్సవ గణనాధునికి విశేషపూజలు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సాంప్రదాయాలు భవిష్యత్ తరాల కోసం నేటి యువత కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఎమ్మెల్యే బేబినాయన తో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




గుంటూరు జిల్లా తాడికొండ నియోజకవర్గం తుళ్ళూరు మండలం పెదపరిమి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణలో విద్య ఐ.టి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారి సారథ్యంలో అమరజీవి పొట్టి శ్రీ రాములు గారి 58 అడుగుల కాంస్య విగ్రహం - స్మృతి వనం - ఆడిటోరియం శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొని పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ వారసులతో అమరావతి జేఏసీ పులి చిన్నా,ఏలూరు జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు(కె.కె.బాబు), కైకలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,దైతగుంజ రామస్వామి జేఏసీ పులి చిన్నా,ఏలూరు జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు(కె.కె.బాబు), కైకలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,దైతగుంజ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ఐటిడిపి ఉపాధ్యక్షుడిగా SKM వలిని బొండా ఉమామహేశ్వరరావు ఎన్నిక చేయడం జరిగింది



ఈ కార్యక్రమంలో బొండా ఉమా మాట్లాడుతూ ఐ టి డి పి సోషల్ మీడియా ద్వారా ప్రజల మధ్యకి తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను తీసుకెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్ధ రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి కోలా దుర్గారావు, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి బుగతా రవితేజ, సెంట్రల్ ఐటీడీపీ అధ్యక్షుడు దుర్గాసి రాము, 63వ డివిజన్ అధ్యక్షుడు వైకుంఠం, ఇంచార్జ్ మోతుర్కారి కాసిం డివిజన్ సెక్రెటరీ కోలా శీను టి TNTUC రాష్ట్ర అధ్యక్షులు లక్కిశెట్టి కనకారావు భీమన ఆంజనేయులు మొదలగువారు పాల్గొన్నారు....

# జిల్లాలో ఎరువులకు కొరత లేదు

- కంట్రోల్ రూమ్ (8331056279) ఏర్పాటు చేశాం
- ఇప్పటికే 30వేల మెట్రిక్ టన్నుల ఎరువుల సరఫరా
- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విజయనగరం,ఎల్లో సింగం

జిల్లాలో ఎరువులకు కొరత లేదని, ప్రస్తుత పంటలకు అవసరమైనంత ఎరువుని ఇప్పటికే సరఫరా చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ఎరువుల సరఫరా, ప్రస్తుత నిల్వలు, భవిషత్ అవసరాలపై సమీక్షించారు. వివిధ జిల్లాల్లో ఎరువుల సరఫరా, ప్రస్తుత నిల్వలు, భవిషత్ అవసరాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లా అవసరాలకు అనుగుణంగా ఇప్పటికే సుమారు 30వేల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గత ఏడాది ఈ సమయానికి సుమారు 89,800 హెక్టార్లలో సాగు జరగగా, ఈ ఏడాది ఇప్పటికి 1,02,797 హెక్టర్లమేర సాగు జరిగిందని వివరించారు. సాగు విస్తీర్ణం బట్టి ఈ నెలాఖరుకు సుమారు 37,600 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంటుందని అంచనా వేసినట్లు తెలిపారు. అయితే కావాల్సిన దానిలో ఇప్పటికే 30వేల టన్నులను సరఫరా చేశామని, ప్రస్తుతం 748 టన్నుల యూరియా సిద్దంగా ఉందని చెప్పారు. రానున్న నాలుగు రోజుల్లో 2వేల టన్నులు, ఆ తరువాత అవసరమైన మిగిలిన యూరియా జిల్లాకు చేరుతుందని వివరించారు. దీంతో ఎరువులకు ఎటువంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు. ఎరువుల సరఫరాలో రైతులకు సహాయం చేయడానికి, సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకోవడానికి ఇప్పటికే 8331056279 నంబరుతో జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎరువుల సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, ప్రక్కదారి పట్టకుండా తగిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. దీనిలో భాగంగా మండల స్థాయిలో తాహసీల్దార్, ఎస్ఐ, సిఎస్‌డిటిలతో ప్రత్యేక బృందాలను నియమించి, ఎరువుల షాపులను తనిఖీ చేయిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 411 తనాఖీలను నిర్వహించి, 8 మంది విక్రయదారులపై 6ఏ కేసులను నమోదు చేశామని, ఒకరిపై ఎఫ్ఐఆర్ పెట్టామని, నలుగురి



లైసెన్సులను రద్దు చేశామని, సుమారు రూ.34 లక్షల విలువైన 191 టన్నుల యూరియాను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ప్రస్తుత పంటలకు తగినంతగా యూరియాను అందుబాటులో ఉంచుతున్నామని, రైతులు ఎటువంటి ఆందోళనా చెందవద్దని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి వ్యవసాయశాఖ జెడి విటి రామారావు కూడా పాల్గొన్నారు.

## రైతులకు యూరియా ఇవ్వాలని అడిగినందుకు అరెస్టులు చేస్తారా

- అక్రమ అరెస్టులతో ప్రభుత్వాన్ని నడపలేరు
- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఎల్లో సింగం

కొత్తగూడెం మున్సిపాలిటీ సీఎం రేవంత్ రెడ్డి చంద్రుగొండ పర్యటన నేపథ్యంలో కొత్తగూడెం టూ టౌన్ పోలీసులు 19వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పూర్ణచందర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి స్టేషన్ కు వెళ్లి వారిని పరామర్శించారు. యూరియా ఇవ్వడం చేతగాని ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు అరెస్టు చేస్తారా అంటూ.. ప్రశ్నించారు. యూరియా కోసం ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం సరికాదన్నారు. రైతులను లైన్లో పెట్టి సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమంగా అరెస్టు చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టూ టౌన్ సీఐతో మాట్లాడి బీఆర్ఎస్ నాయకులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు హుస్సేన్, రమణ, ఖాజా




భక్ష్, సుందర్ పాసి,అశోక్, భాషిర్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా ను ప్రారంభించిన ఎమ్మెల్యే బేబీనాయన ....

### 150 మంది ఉద్యోగాలకు ఎంపిక



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

నియోజకవర్గ మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే బేబినాయన బుధవారం బొబ్బిలి కోటలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గం లో నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపా రు. యువతకు మంచి భవిష్యత్తును కల్పించాలని ఆశయంతో సొంత ఖర్చు లతో మెగా జాబ్ మేళా ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జాబ్ మేళా కు బొబ్బిలి నియోజకవర్గం నుం చి సుమారు 500 మంది యువత ఉ ద్యోగ అవకాశాలు కోసం పాల్గొన్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా కు 12 కంపె నీల ప్రతినిధులు హాజరయ్యారని అ న్నారు. బొబ్బిలి నియోజకవర్గానికి చెం దిన 150 మంది యువతకు వివిధ కం పెనీలలో ఉద్యోగ అవకాశాలు లభించా యని ఎమ్మెల్యే బేబినాయన తెలిపారు. ఈ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు సా ధించిన యువతకు ఎమ్మెల్యే బేబినాయన నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మజ్జి రామినాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే బేబినాయన సహకారంతో మరిన్ని జాబ్ మేళాలు ఏర్పాటు చేసి, బొబ్బిలి నియోజకవర్గ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పి స్తామని అన్నారు, బేబినాయన లాంటి వ్యక్తి ఎమ్మెల్యే గా ఉండడం వల్ల యువ తకు మంచి భవిష్యత్తు లభిస్తుందని అ న్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రౌతు రామ మూర్తి నాయుడు, పురపాలక చైర్మన్ రాంబార్కి శరత్ బాబు,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గెంబలి శ్రీనివాస రావు,అల్లాడ భాస్కరరావు, వాసిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నా రు...

## అనంతలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఏర్పాట్ల పరిశీలన



కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, టిడిపి రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు తదితరులు పరిశీలించారు. మ్యాప్ ద్వారా ఏర్పాట్లను పరిశీలించి వివరాలను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్, జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే తదితరులు ఆరా తీశారు. హెలిప్యాడ్, సభాస్థలి, పార్కింగ్, తదితర ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గడ్డం సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, అనంతపురం ఆర్డిఓ కేశవ నాయుడు, డిపిఓ నాగరాజునాయుడు,

అనంతపురంఎల్లో సింగం



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అనంతపురం జిల్లా పర్యటించనున్నారు. నగరంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న జిఎంఆర్ గ్రౌండ్స్, ఇంద్రప్రస్థ వద్ద సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ లు పాల్గొననున్నారు. బుధవారం సాయంత్రం ఈ ఏర్పాట్లను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ గారు, జిల్లా ఎస్పీ పి.జగదీష్ గారు, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ గారు, గుంటూరు మేయర్, ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి నాని, రాష్ట్ర నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, తహసిల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం.. ఉప్పొంగిన వాగులు

సీతంపేట సెప్టెంబర్ 3(ఎల్లో సింగం)



మండలంలో బుధవారం భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. దోనుబాయి కిల్లాడ గ్రామాల మధ్య ఉన్న వాగు ఉప్పొంగి కాజ్‌వే పై నుంచి నీరు ప్రవహిస్తోంది. మండలంలో ఎడతెరిపి లేకుండా సుమా రు 2 గంటల పాటు భారీ వర్షం కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లాయి. కిల్లాడ గ్రామా సమీపంలో వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో సమీ పంలోని పంట చేన్లలోకి నీరు చేరింది. లోతట్టుప్రాంతాలుజలమయమయ్యాయి. సీతంపేట ఒక్కసారిగి వర్షం పడడంతోవాహనదారులు ఇబ్బంది పడ్డారు. వర్షం పడుతున్నసమయంలో ఎవరూ చెట్లు, స్తంభాల వద్ద ఉండొద్దని,అందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని అధికారులుసూచించారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in